




ఆశాజనకంగా పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని కనిగిరి రోడ్డులో ఉన్న 26వ పొగాకు వేలం కేంద్రానికి పందలపాడు నుంచి క్లస్టర్ 1019 భేళ్ళులను శనివారం రైతులు అమ్మకానికి నిమిత్తం తరలించారు. 910 పొగాకు భేళ్ళు లను ఆయా కంపెనీలు కొనుగోలు చేశాయి. ఎన్ఎస్ 3, ఎన్ బి 82, ఆర్ఆర్ 7, సి ఆర్ 4, కారణాలతో భేళ్ళులను తిరస్కరించారు. గరిష్ట ధర రూ .280, కనిష్ట ధర రూ 170, సరాసరి ధర కేజీ రూ. 258.83 పైసలు రైతులకు లభించిందని కేంద్రం నిర్వహణ అధికారి కిరణ్ తెలిపారు.



కార్పొరేషన్ బడులకు అయ్యోర్ల కొరత..!



నెల్లూరు కార్పొరేషన్ పాఠశాలల్లో అయ్యోర్లు కొరత తీవ్రంగా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డిఎస్‌సి ప్రకటించినా ఆ పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదు. విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం లేకపోవడంతో నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 36 శాతం టీచర్ల ఖాళీలు కనిపిస్తున్నాయి.. విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తామని చెబుతోన్న రాష్ట్ర ప్రభుత్వం టీచర్ల ఖాళీలు భర్తీ చేయడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇలానే కొనసాగితే టీచర్ల లేక విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం కానుంది. నెల్లూరు నగరంలో 587 పోస్టులకు అనుమతి ఉంది. ఇందులో 380 మంది టీచర్లు ఉన్నారు. 207 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నగరంలోని 71 పాఠశాలల్లో సుమారు 12,886 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక డిఎస్‌సి ద్వార ఖాళీలు భర్తీ చేయాల్సి ఉంది. లేదంటే విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం కనిపిస్తోంది..

-డిఎస్‌సిలోనూ ప్రయోజనం శూన్యం
-36 శాతం టీచర్ల పోస్టులు ఖాళీ
-విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంతో పాఠశాలలను బాగుచేయాలని ప్రయత్నం చేస్తుంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇటీవల డిఎస్‌సి ప్రకటించారు. అయినప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత మాత్రం అలాగే కనిపిస్తోంది. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నాడు-నేడు , ఇతర పథకాల ద్వార పాఠశాలల్లో కొంత మౌలిక సదుపాయాలు కనిపిస్తున్నాయి. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు.. పాఠశాలలు అందంగా తయారైనా చదవు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఆశించిన స్థాయిలో కనిపించడంలేదు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రశ్నార్థకంగా మారుతోంది. నెల్లూరు కార్పొరేషన్‌లో 19 ఉన్నత పాఠశాలలున్నాయి. ఇందులో 7839 మంది విద్యార్థులున్నారు. మొత్తం 356 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిఉండగ, 118 పోస్టులు ఖాళీలున్నాయి. 238 మంది మాత్రమే పనిచేస్తున్నారు. డిఎస్‌సి ద్వార 43 మంది, ప్రమోషన్ల ద్వార 75 మంది టీచర్లు వచ్చారు. తెలుగు, హిందీ, ఉర్దూ పండిట్ ప్రమోషన్లు కోర్టు కేసుల ద్వార నిలిపేశారు. ఉన్నత పాఠశాలల్లో కీలకంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రాథమికోన్నత పాఠశాలలు నగరంలో 52 ఉండగా, అందులో 5047 మంది విద్యార్థులున్నారు. 197 (ఎస్‌జిటి) మరో 34 మోడల్ స్కూల్ హెచ్ఎంలు, మొత్తం 231 ఉండాల్సి ఉంది. ఇందులో 109 మంది మాత్రమే పనిచేస్తున్నారు. డిఎస్‌సి ద్వార 89 పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 19 మాత్రమే ప్రకటించారు. నగరంలోని ప్రధాన పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. భక్తవత్సలనగర్‌లోని కెఎన్ఆర్ ఉన్నత పాఠశాలలో 49 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, ఇందులో 29 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ ఉపాధ్యాయులు కష్టపడి , ప్రత్యేక శిక్షణ ఇప్పించి రాష్ట్రంలోనే ఉత్తమ ఫలితాలు తీసుకొస్తున్నారు. ఖాళీలు మొత్తం పూర్తి చేస్తే ఇంకా మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. నగరంలోని 54వ డివిజన్ వెంకటేశ్వరపురంలోని ఎంసిహెచ్ఎస్ పాఠశాలలో 24 పోస్టులు ఒడగా అందులో 16 పోస్టులు ఖాళీలున్నాయి. జాకీర్‌హుస్సేన్ నగర్‌లోని ఎంసిహెచ్ఎస్ పాఠశాలలో 13 మంది టీచర్లు ఉండాల్సిఉండగా 7 ఖాళీలున్నాయి. రంగనా యకుల పేట పాఠశాలలో 16 పోస్టులుండగా, 7 ఖాళీలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మంచి విద్యా వ్యవస్థను తయారుచేయాలనే ఆలోచన మంచిదే అయినప్పటికీ డిఎస్‌సి తరవాత కొత్త పోస్టులు మంజూరు చేశారు. ప్రధానంగా నగర కార్పొరేషన్ పరిధిలోని 71పాఠశాలల్లో మొత్తం 587 మంది ఉపాధ్యాయులుండాలి, ఇందులో 380 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. 207 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు మంచి విద్య ఎలా సాధ్యమవుతుందో ఉన్నతాధికారులే చెప్పాలి. ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రత్యేక డిఎస్‌సి ద్వార ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. లేదంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యదూరమవుతోంది. పుస్తకాలు, షూ, దుస్తులు, మంచి పాఠశాలే కాదు. అందులో చదువు చెప్పడానికి ఉపాధ్యాయులు ఎంతో కీలకం . ఆదిశగా ప్రభుత్వం ఆలోచన చేయాల్సి ఉంది.

ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి:యుటిఎఫ్

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని యుటిఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అచ్చయ్య, యుటిఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి జాఫర్ మోహిద్దీన్ అన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యాయని, సమస్యను గుర్తించి ప్రత్యేక డిఎస్‌సి ద్వారనైనా నగరంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎంటిఎస్ ద్వారా లేదా ఎస్‌జిటి, అవసరమైతే విద్యా వలంటీర్ల పోస్టులు భర్తీ చేసి, విద్యార్థులకు నష్టం లేకుండా చూడాలన్నారు. ప్రత్యేక డిఎస్‌సి ద్వారనైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలి . విద్యార్థుల భవిష్యత్తును దృష్టిపెట్టుకొని ఉన్నతాధికారులు ఆలోచన చేయాలి.

కాకాణిపై అక్రమ కేసులు దుర్మార్గం

ఎంఎల్ఎ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

అక్రమ కేసుల నుంచి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నిర్దోషిగా బయటకు వస్తారని ఎంఎల్ఎ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపి అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంఎల్ఎ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మూలాకత్‌లో కలుసుకుని పరామర్శించారు. అనంతరం పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఎప్పుడూ లేని విధంగా పీడీ వారెంట్లు వేస్తూ వరుస కేసులతో కాకాణిని అక్రమంగా నిర్బంధిస్తున్నారన్నారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగం పాలనా బదులు రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. ఇలాంటి అక్రమ కేసులకు వైసిపి భయపడదన్నారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. వారి వెంట మేరిగ మురళి, మాజీ ఎంఎల్ఎ కిలివేటి సంజీవయ్య, రూరల్ ఇన్‌ఛార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

'తల్లికి వందనం' గొప్ప పథకం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం పేద తల్లులకు అండగా గొప్ప పథకం అని ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అందరికీ లబ్ధి కలిగిస్తుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలు ప్రారంభమైన రోజే తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ద్వారా ప్రభుత్వానికి చదువుకునే విద్యార్థులు పట్ల నిబద్ధత స్పష్టమవుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 67,27,164 మంది విద్యార్థులను గుర్తించి, వారికి లబ్ధి కలిగేలా రూ.10,091 కోట్లు కేటాయించామని, ఇందులో రూ.8,745 కోట్లు తల్లుల ఖాతాల్లోకి, మిగతా రూ.1,346 కోట్లు పాఠశాలల అభివద్ధికి వినియోగిస్తున్నామని వివరించారు.గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి అదనంగా 24.65 లక్షల మంది విద్యార్థులకు పథకం వర్తింపజేయడం, రూ.3,205 కోట్లు అదనంగా కేటాయించినట్లు తెలిపారు.



ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

రొట్టెల పండగ పనులకు రూ.5 కోట్లు

మంత్రికి ఎంఎల్ఎ అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బారాషాహీద్ దర్గా రొట్టెల పండగ పనులకు రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు మంత్రి నారాయణ సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయి. మంత్రి నారాయణ పండుగ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని నుడా నుంచి ఈ నిధులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. బారాషాహిద్ దర్గా అభివృద్ధితోపాటు పెండింగ్ పనులకు సంబంధించి ఈ నిధులు వినియోగించనున్నారు. బారాషాహిద్ దర్గాకు ఐదు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన సిఎంచంద్రబాబు నాయుడు ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్, మంత్రి నారాయణ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి ఎమ్మెల్యే కోటంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

3 కేజీల గంజాయి పట్టివేత

ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : ఒడిశ్సా నుంచి జిల్లాకు అక్రమంగా గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను సంతపేట పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం సంతపేట పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు సిఐ దశరథరామారావు వివరాలు వెల్లడించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు తీసుకొనే చర్యల్లో ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి పి.సింధుప్రియ పర్యవేక్షణలో సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. శుక్రవారం తమకు వచ్చిన పక్క సమాచారం మేరకు నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్ వద్ద మోటారు సైకిళ్ల పార్కింగ్ ప్రాంతంలో అనుమానాస్పందంలో తిరుగుతున్న పసుపులేటి రాజేష్, ఆత్మల జేమ్స్, పసుపులేటి వెంకట హరీష్ ఆలియాస్ హరీష్‌లను తనిఖీ చేయగా వారి వద్ద మూడు కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు.

సామూహిక అక్షరభ్యాసం

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని శారద అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం శనివారం జరిగింది.ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 36 నెలలు నిండిన చిన్నారుల ను తప్ప నిసరిగా అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి తొలి పాఠశాల పరిచయం చేయాలని చిన్నారుల తల్లిదండ్రులకు ఈ విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు కస్తూరి శారద ఎస్కే పద్మజ ధనలక్ష్మి శ్రీదేవి ఇస్తేరమ్మ ఆయాలు ఎస్కే కాజావి తలపల సుశీల మలిశెట్టి ప్రభావతి సుబ్బమ్మ ఉన్నారు.

రహదారి పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు : కందుకూరు ఆర్‌టిసి డిపో నుంచి గుడ్లూరు మీదుగా కావలికి త్వరగా చేరుకునేందుకు వీలుగా నూతన బస్ సర్వీస్ నడపనున్నారు. ఈ నేపథ్యంలో నూతన రహదారిని కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు అసిస్టెంట్ మేనేజరు శ్యాం ప్రసాద్ శనివారం పరిశీలించారు. గుడ్లూరు నుంచి కావలికి త్వరగా చేరుకునేందుకు వీలుగా గుడ్లూరు నుంచి అమ్మవారిపాలెం మీదుగా కావలికి వెళ్లేందుకు వీలుగా ఈ నూతన రహదారిని పరిశీలించారు. గుడ్లూరు నుంచి కావలిలో చదువుకునేందుకు మారుమూల గ్రామాల్లో ఉన్న విద్యార్థుల్ని సులువుగా ప్రయాణించేందుకు వీలుగా ఈ కొత్త బస్ సర్వీసును ప్రవేశపెట్టనున్నట్లు మేనేజర్ తెలిపారు. ఉదయం, సా యంత్రం వేళల్లో కందుకూరు నుంచి గుడ్లూరు ,అమ్మ వారిపాలెం కావలి మండలం, పెద్దారం మీదుగా కావలి పట్టణం చేరుకుంటుందన్నారు. మరో బస్ సర్వీస్ కావలి నుంచి నుంచి పెద్దారం అమ్మవారిపాలెం గుడ్లూరు మీదుగా కందుకూరు చేరు కుంటుందన్నారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్యాం ప్రసాదు కె రమేష్ పాల్గొన్నారు.

పశువులకు మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కోవూరు పశు వైద్యశాల డాక్టర్‌గా వై. శ్రీకాంత్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన బదిలీలలో భాగంగా లింగసముద్రం మండలంలోని విఆర్ కోట వైద్యశాల నుంచి బదిలీ పై కోవూరు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ ఎస్ సుధాకర్ మాచవరం పశువైద్యశాలకు బదిలీపై వెళ్లారు శ్రీకాంత్ మాట్లాడుతూ 'తాను లింగసముద్రం మండలం విఆర్ కోట, మాచవరం, గుడ్లూరులో డాక్టర్ గా పనిచేసానని తెలిపారు. పశుపోశకుకులు అందరు తనకు గతంలో చాలా బాగా సహకరించారని ఇప్పుడు పశువైద్య సేవలు సిబ్బంది ద్వారా వారికీ చేరువచేస్తానని తెలిపారు.




డాక్టర్ వై శ్రీకాంత్

16న సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి దేవస్థానంలో ఈ నెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు గ్రామదేవతల వారసత్వ ధర్మకర్త దివి లింగయ్య నాయుడు తెలిపారు. సమావేశంలో అంకమ్మ తల్లి తిరునాల, శ్రీ అంకమ్మ తల్లి పాత విగ్రహ విషయం తోపాటు ఆంజనేయస్వామి విగ్రహం విషయా లు చర్చించటానికి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆర్‌టిఓ కార్యాలయంలో యోగాసనాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టి వి నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఫ్రీ ఇంటర్నేషనల్ యోగ డే సెలబ్రేషన్స్ ని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయంలో శనివారం నిర్వహించారు. భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ యోగా అనేది శారీరక, మానసిక , ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనదని, ఇది ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగుపరచడంలో, శ్వాసకోశ వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడు తుందన్నారు.కందుకూరు మోటార్ వాహన తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ యోగా ధ్యానం, మైండ్‌ఫుల్‌నెస్, శ్వాస వ్యాయామాల ద్వారా ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. కందుకూరు హరిణి హాస్పిటల్ డాక్టర్ మల్లికార్జున్ రావు, చక్కా కేశవులు, ఆర్ ఎస్ ఎస్ సభ్యులు, ఎల్ఐసి డిఓ శశిధర్ రెడ్డి, ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రమాదేవి జీవితం మహిళలకు ఆదర్శం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కారుసాల సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

నూతలపాటి రమాదేవి జీవితం మహిళలకు ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కారుసాల సుబ్బరావమ్మ పేర్కొన్నారు. గుడ్లూరు మండలం, చేవూరులో శనివారం నూతలపాటి రమాదేవి సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు సాయి పబ్లిక్ స్కూల్ అధినేత బాసం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ మాట్లాడుతూ రమాదేవి భర్త నూతలపాటి వెంకటేశ్వర్లు గ్రామంలో ప్రజా ఉద్యమకారుడిగా సుపరిచితులన్నారు. ఆయనకు రమాదేవి చేదోడు వాదోడుగా ఉంటూ పూర్తి సహకారం అందించేదన్నారు. రమాదేవి నూతలపాటి కుటుంబంలోకి వచ్చాక అభ్యుదయ భావాలతో ముందుకు సాగిందన్నారు. ప్రజా ఉద్యమాల నేపథ్యంలో వెంకటేశ్వర్లు ఇంటికి ప్రజలు, ఉద్యమకారులు విరివిగా వచ్చేవారన్నారు. వారందరినీ ఆప్యాంగా పలకరించడం, వారికి భోజనం పెట్టడం రమాదేవి అలవాటుగా చేసుకుని ప్రజల మన్ననలు పొందిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఏడాది లోపు ఇద్దరు ముఖ్య నేతలను కోల్పోవడం సిపిఎంకు, వారికి కుటుంబానికి తీరని లోటు అన్నారు. చేవూరు భూ సేకరణలో జరుగుతున్న అవినీతిపై, పోరాడి, నిర్వాసిత రైతులు, దళితు లకు, గిరిజనులకు న్యాయం జరిగేలా చూడటమే వెంకటేశ్వర్లు, రమాదేవికి నివాళి అర్పించడం అన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి చంద్ర రాజగోపాల్, ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్‌కె బాబు, సిపిఎం సీనియర్ నాయకులు జాలా అంజయ్య, సిపిఎం కందుకూరు డివిజన్ సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, టి దయాకర్, గౌస్, గుంటూరు మస్తాన్, సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, శాఖా కార్యదర్శులు, కొట్టే వెంకయ్య, ఇరువురి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, దామా కష్ణయ్య, కావలి నాయకులు తాళ్లూరి మాల్యాద్రి పాల్గొని ప్రసంగించారు. వెంకటేశ్వర్లు మిత్రులు, సహచరులు, హైదరాబాదు నుండి వచ్చిన, తోకల శ్రీనివాసరావు, మధు, కూరపాటి ఉమాపతి రెడ్డి, కుటుంబ సభ్యులు, కుమార్తెలు, లావణ్య కవిత, ఝాన్సీ విజయలక్ష్మి, కుమారులు, నూతలపాటి శ్రీనివాసరావు, స్టాలిన్, తోడికోడళ్లు అన సూయమ్మ, లక్ష్మమ్మ, వాణి, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ ఎన్ కష్ణమూర్తి, మాధవరావు, తదితరులు రమాదేవికి జోహార్లు అర్పించినవారిలో ఉన్నారు.



రమాదేవి సంస్మరణ సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, వేదికపై సుబ్బరావమ్మ తదితరులు

21న యోగా వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న జిల్లావ్యాప్తంగా నిర్వహించే యోగా కార్యక్రమాల్లో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్ పిలుపునిచ్చారు.యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా జూన్ 21 యోగా దినోత్సవానికి ప్రజలను సన్నద్ధం చేసేందుకు శనివారం స్థానిక ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ, ఎన్ సి సి విభాగం సంయుక్తంగా నిర్వహించిన సన్నాహక సామూహిక యోగా కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, జిల్లాస్థాయి అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు, చిన్నారులు అందరూ యోగాసనాలు వేశారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. హరికష్ణ, నోడల్ అధికారి, జిల్లా క్రీడాప్రాధికారసంస్థ అధికారి యతిరాజ్, సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుజాత, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఎస్ ఈలు వెంకటరమణ ఉన్నారు.

బుజ బుజ నెల్లూరు, వార్డు సచివాలయం ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శేష ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సౌజన్యంతో శనివారం, బుజబుజనెల్లూరు లోని శేష ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణము నందు ఫ్రీ ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా మాస్ యోగ డేమోనిస్ట్రేషన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వార్డు రెవెన్యూ సెక్రటరీ యం.విష్ణువర్ధన్ హాజరై మాట్లాడారు.

అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అందజేయాలి

ప్రజాశక్తి-గుడ్లూరురూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన తల్లికి వందనం, అంగన్‌వాడీలందరికీ వర్తింపజేయాలని, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు) ప్రధాన కార్యదర్శి కారసాల సుబ్బరావమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె చేవూరులోని విలేకరుతో మాట్లాడారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం, రూ. 15 వేల చొప్పున ఇస్తామని చెప్పారని, తల్లుల ఖాతాలలో డబ్బులు వేయలేదన్నారు. . అంగన్వాడీలకు, ఇస్తుంది, వర్కర్లకు రూ.11500 హెల్పర్లకు మినీలకు, రూ.7000 మాత్రమేన్నారు. వీళ్లంతా ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో సంక్షేమ పథకాలకు కోత పెట్టారని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామన్నారు. ఇప్పటికైనా, అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు, రూ.12000 జీతం అనే పదాలను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై 16న రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల వద్ద ధర్నా చేయాలని నిర్ణయించామని తెలిపారు. అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కారుసాలసుబ్బరావమ్మ

తల్లికి వందనంలో కోత విధింపు సరికాదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : తల్లికి వందనం పేరుతో ఇచ్చే డబ్బులు తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే సమయంలో రకరకాల కారణాలు చూపించి కోత విధించడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విక్రమ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒప్రకటన విడదుల చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం చదువుకునే ప్రతిఒక్క విద్యార్థికి ఎలాంటి షరతులు లేకుండా తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేసి రూ. 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మాలకొండయ్య మృతికి నివాళి

ప్రజాశక్తి-ఉలవపాడు : పిటిపి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కరేడు ర్యాంపు మాజీ అధ్యక్షులు చిలకపాటి మాలకొండయ్య (76) శు క్రవారం రాత్రి 12 గంటలకు ఒంగోలులోని అమృత హార్ట్ హాస్పిటల్‌లో మృతిచెందారు. మరణ వార్త తెలుసుకున్న సిఐటియు ప్రకాశం,నెల్లూరు జిల్లాల నాయకులు మాలకొండయ్య స్వగ్రామం చాకిచర్ల వెళ్లి ఆయన భౌతికకాయానికి అరుణ పతాకాన్ని కప్పి పూలమాలవేసి ఘనమైన జోహార్లు అర్పిం చారు. అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు.


కార్యక్రమంలో సిఐటియు మాజీ రాష్ట్ర కార్యదర్శి వై.సిద్దయ్య మాట్లాడుతూ చిలకపాటి మాలకొండయ్య పిటిపి యూనియన్ అధ్యక్షుడిగా ఉండి కరేడు ర్యాంపులోని పిటిపి ఫ్యాక్టరీలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నికరంగా రెండు దశాబ్దాల పాటు కృషి చేశారని పేర్కొన్నారు. కార్మికుల వేతనాలు పెరుగుదల కోసం జరిగిన అనేక వేతన అగ్రిమెంట్‌లలో కార్మికుల పక్షాన నిలబడ్డారన్నారు. స్వతహాగానే ఆయన కార్మికుల పక్షపాతని అన్నారు.సిఐటియు ప్రకాశం జిల్లా ప్రారంభ దినాలలో1992లో యూనియన్ ఏర్పాటు కోసం ఉలవపాడు మండలం, కరేడు ర్యాంపులోని పిటిపి కార్మికులు చేసిన పోరాటం స్ఫూర్తి దాయకం అన్నారు.పొగాకు కార్మికులలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మించడంలో పిటిపి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కీలకంగా ఉందన్నారు. మాల కొండయ్య తన జీవిత అంకం చివరి వరకు సిఐటియు పట్ల అంకిత భావంతో పని చేశారు. మాలకొండయ్య మన మధ్యలో లేక పోవటం బాధాకరం అన్నారు. జోహార్లు అర్పించిన వారిలో సిఐటియు ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, జివిబి కుమార్, చీమటా. శ్రీనివాసులు, చిలకా శ్రీనివాసులు ఉన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలిపారు.



మాలకొండయ్య భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

నేడు జెఎస్ 17వ స్మారక సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ జెట్టి శేషారెడ్డి స్మారకార్థం నేడు నగరంలో 17వ సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమంలో వైద్య, విద్య ప్రయివేటీకరణ – పర్యవసనాలు అంశంపై ప్రజారోగ్య నిపుణులు డాక్టర్ వివరించి ప్రధాన వక్తగా పాల్గొననున్నారు. భారత రాజ్యంగ పూర్వాపరాలు– సవాళ్ల అంశంపై మాజీ ఎంఎల్‌సి ఎంవిఎస్ శర్మ ప్రధాన వక్తగా హాజరుకానున్నారు. ఈ సదస్సుకు పిపిసి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రామచంద్రారెడ్డి వైద్యశాల, ప్రజారోగ్యవేదిక, జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్, మెడికల్ రెప్స్ యూనియన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. అందరూ హాజరై సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



రక్త దాతలు.. ప్రాణదాతలు : డిఎస్‌పి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు రక్తదాతలు ప్రాణ దాతలతో సమానమనిడిఎస్పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం అన్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో కందుకూరు డివిజనల్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని డిఎస్‌పి బాలసుబ్రమణ్యం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుకూరు డిఎస్పి మాట్లాడుతూ రక్తదానం చేసే వాళ్ళు ప్రాణదాతలతో సమానమని అన్నారు. ఒకరు చేసే రక్తదానం నలుగురు ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు. కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు ,. కందుకూరు రెడ్ క్రాస్ చైర్మన్ చెన్నా రామాంజనేయులుమాట్లాడారు. కందుకూరు రెడ్ క్రాస్ వారి సహకారంతో 61 ప్యాకెట్ల రక్తాన్ని కావలి రెడ్ క్రాస్ వారు రక్తాన్ని సేకరించారు. కందుకూరు సిఐ,పట్టణ ఎస్ఐ, పోలీసు సిబ్బంది, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థలు, మానవతా, వివిధ కార్మిక సంఘాల వారు, యువత రక్తదానం చేశారు. పట్టణ ఎస్సై శివ నాగరాజు, రూరల్ ఎస్ఐ మహేంద్ర నాయక్, చిలకపాటి మధు, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, మానవతా ప్రెసిడెంట్ గుర్రం చిన అల్లూరయ్య ఉన్నారు.



నెల్లూరు : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని బ్లడ్ బ్యాంక్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. శనివారం జిల్లా లెప్రసి,ఎయిడ్స్ , టీబీ ఆఫీసర్ డాక్టరు ఖాదర్ వలీ తన సిబ్బందితో నగరంలోని జిజిహెచ్‌లోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకును, నారాయణ, రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రాలల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను సందర్శించారు. అనంతరం బ్లడ్ బ్యాంకులో పనిచేస్తున్న సిబ్బందిసూచనలు చేశారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు .

భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని బాలాజీనగర్ గౌడ్ హాస్టల్ సెంటర్ సమీపంలో భార్యను భర్త రోకలి బండతో తలపై మోది దారుణంగా హత్య చేసిన సంఘటన శనివారం జరిగింది. బాలాజీనగర్ పిఎస్ సిఐ సాంబశివారం కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం గౌడ్ హాస్టల్ సెంటర్ సమీపంలో లంకా విజయచంద్ర తన భార్య లంకా శైలజల మధ్య ఏర్పడిన కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో 112 ఫోన్ నెంబర్‌కు గౌడ్ హాస్టల్ సెంటర్‌లో మహిళ చనిపోయినట్లు సమాచారం..అందడంతో హుటాహుటినా పోలీసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నామన్నారు. తాము నిర్వహించిన ప్రాథమిక విచారణలో భార్యాభర్తల మధ్య ఏర్పడిన వివాదంలో ఈ హత్య చోటు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. నిందితుడు నగరంలోని జిల్లా ట్రజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసిం దన్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత

కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు.అదే బాటలో దప్పళంపాడు గ్రామానికి చెందిన మాచవరం గోవిందయ్యకి యాక్సిడెంట్ జరిగి అనారోగ్యం కారణంగా ఒక కాలు తీసేయవాల్సిజ వచ్చింది. వారిది మధ్యతరగతి కుటుంబం,వైద్య ఖర్చులకోసం చాలా డబ్బులు వెచ్చించారు. వారు ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్నారని ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా కత్రిమ కా లు ఇచ్చారు, వారికి అది సెట్ కాలేదు. కత్రిమ కాలుకోసం ఆర్థిక సహాయం అవసరమని సొసైటీ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం వారి భార్య వారి అమ్మాయి పనికి వెళ్లి వారి కుటుంబాన్ని పోషిస్తున్నారు. శనివారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు సభ్యులు, కొంత మంది దాతల సహకారంతో రూ 10000నగదును అందజేశారు.ఆ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కొణిజేటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, వారి సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషారత్నం, ఆర్ఎంఒ ఉషా సుందరి, ఇతర వైద్యులు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. రక్తదానం చేయండి ప్రాణాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేస్తూ జిల్లా వైద్యశాల నుండి ఆర్టీసి డిపో సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాన్ని కాపాడినట్టు అవుతోందని, ఏమైనా ప్రమాదాలు సంభవించిన తరుణంలో, గర్భం దాల్చిన మహిళలకు అవసరమైన సమయంలో రక్తదాతలు అందించిన రక్తం ఎంతో ఉపయోగపడుతుందని సూపరింటెండెంట్ శేషారత్నం తెలిపారు. ఈ ర్యాలీలో అన్ని విభాగాలకు చెందిన వైద్య సిబ్బందితో పాటు శ్రీకృష్ణ సేవా సమితి, సాయి స్వచ్ఛంద సంస్థల సభ్యులు కూడా హాజరయ్యారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కావలి : కావలిలో టిడిపి నాయకుడు తిరువీధి ప్రసాద్ ఆధ్వర్యంలో 20 వ వార్డులో వార్డు ఇన్‌ఛార్జి పెంచయ్యతో కలిసి "తల్లికి వందనం" చేసిన సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి మహిళలు హాజరై పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరువీధి ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమ్మఒడి పేరుతో ఇంటిలో ఒకరికి మాత్రమే ఇచ్చేవారని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం పాఠశాలలు ప్రారంభమైన రోజునే ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.13వేల చొప్పున తల్లి ఖాతాలో డబ్బులు జమ చేయడంతో మహిళలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎప్పుడు ఈ ప్రభుత్వం చల్లగా ఉండాలన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని అనుమసముద్రం గ్రామపంచాయతీలోని ఎస్‌టి కాలనీలో తల్లికి వందనం పథకం అమలు చేసిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌టి కాలనీకి సంబంధించిన శాంతి అనే గిరిజన మహిళ మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు అధ్యక్షతన అనుమసముద్రం గ్రామ టిడిపి నాయకులు, మండల ఉపాధ్యక్షులు అయిన పులిమి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు, ఎఎస్‌పేట సర్పంచ్ తాటిపాటి భర్త, టిడిపి నాయకులు జిలాని భాషా పాల్గొన్నారు.

మాజీ జెడ్‌పి ఛైర్మన్‌కు సంతాపం

ప్రజాశక్తి-బిట్రగుంట : మాజీ జెడ్పీటీసీ ఛైర్మన్ చింతాటి బాల చెన్నయ్య మృతి వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. నెల్లూరు పొదలకూరు రోడ్డులోని బాల చెన్నయ్య ఇంటికి వెళ్లి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

రేషన్ షాపు పునఃప్రారంభం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుమసముద్రం గ్రామ పంచాయతీలో జనసేన మండల అధ్యక్షులు అక్బర్ బాషా ఆధ్వర్యంలో రేషన్ షాపు పునఃప్రారంభం చేశారు. జనసేన పార్టీ అక్బర్ బాషా మాట్లాడుతూ వ్యాన్ కోసం ఎదురు చూడటం, వీధి చివర నుంచోవటం, సెలవులు పెట్టి వ్యాన్ ఎప్పుడు వస్తుందా.. అని వేచి చూడాల్సిన అవసరం లేదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్‌షాపుకు వెళ్లి సరుకులు తెచ్చుకోవచ్చన్నారు. దివ్యాంగులు, 65యేళ్ల పైబడిన వారికి మాత్రం ఇంటి వద్దే రేషన్ ఇస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ షేక్ సిరాజ్ జాస్మిన్, జనసేన పార్టీ కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి : దివ్యాంగుల కాలనీలో సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం దివ్యాంగుల కాలనీ ప్రెసిడెంట్ మండవ వెంకటరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో కాలనీ సమస్యలైన ఖాళీ ప్లాట్స్ మున్సిపాలిటీ వారు ఎంఎల్ఎ అదేశాల మీదట నోటు చేసి కొన్నారు. త్వరగా ఇంటినీ నిర్మించు కొండి.. అసంపూర్ణంగా వున్న ఇల్లు కట్టుకోవడానికి బిల్లులు ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ద్వారా ఇప్పిస్తామని పూర్తిగా కట్టుకోండన్నారు. దివ్యాంగుల స్థలాలలో కొంత మంది దొంగ పట్టాలు సృష్టించి అమ్ముతున్నారన్నారు. కనుక వారు కనుక ప్రతిఒక్క పట్టాదారు, లేక వికలాంగ పొజిషన్ దారు అప్రమత్తతో వుండి ఇల్లు నిర్మించికోవాలన్నారు. దివ్యాంగుల కాలనీలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కొంతమంది అప్పటి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఇన్డైరెక్టా సపోర్ట్ చేసి, జగదీష్ రెడ్డి ఎక్స్ కౌన్సిలర్ పేరం వెంకటేశ్వర్లు, గుంజి శ్రీను తహశీల్దారు కారు డ్రైవర్ గోపి, వికలాంగుడు పోచిన వెంకటరావు, టీసీ మాల్యాద్రి మొదలగు వారు అప్పటి ఆర్.ఐ. శ్రీనివాసులు ఇండైరెక్ట్ ఎం ఆర్ ఒ రామకృష్ణ, ఆర్‌డిఒ పోలీసు ఎస్ఐ మాల్యాద్రి డిఎస్‌పి ప్రసాద్ ఆధ్వర్యంలో అక్రమంగా కట్టించారు. ప్లాట్ నెంబర్ 254,279,280, దివ్యాంగులవి ఖాళీ ప్లాట్స్ సకాలంగులలో దౌర్జన్యంగా కట్టించారన్నారు. 5.261, 262, 263, 264, 265, 266, 267, 268, 269, 270, 271, 314, 315, 316, 317 అను ప్లాట్లను వి.ఆర్.ఎ.లు ఆక్రమించి అమ్ముకుంటున్నారన్నారు. రెండు కట్టారన్నారు. దివ్యాంగుల కాలనీలో విద్యుత్, రోడ్స్ శాశ్వత నీటి సౌకర్యం లేదన్నారు. దివ్వంగుల కాలనీలో ఆక్రమణదారులు వ్యభిచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యలు ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దృష్టికి, తహశీల్దారు, ఆర్.డి.ఒ. కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ల దృష్టికి తీసుకు రావడం జరగాలని 2016 దివ్యాంగుల చట్టంను ఉపయోగించాలని మళ్లీ ఉద్యమం బాటపట్టాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో సోమయ్య, భాషా, బాజీ, మస్తానమ్మ, శైలేష్, వికలాంగుల నాయకులు, 80 మంది వికలాంగులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు ఖాదర్ పూర్ దళితవాడలో సచివాలయం మహిళా పోలీస్ వెంకట కల్పన యోగాపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిరోజూ ఆసనాలు చేయడం వల్ల చాలా సమస్యలు దూరమవు తాయన్నారు. దాంతో పాటు యోగాను జీవితంలో భాగం చేసుకుంటే ఒత్తిడి, ఆందోళనలు తగ్గి మనసుకి, శరీరానికి ప్రశాంతత ఉంటుందన్నారు. మనకు వచ్చే ఆరోగ్య సమస్యలు యోగా చేయడం వల్ల పోతాయన్నారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని కావలి ఎడవల్లి గ్రామ పంచాయతీలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మాస్ యోగా డే కార్యక్రమంను మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశానుసారం శనివారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 33వార్డ్ సచివాలయంలో యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు కంచర్ల కళ్యాణ్ చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో ఎన్‌డిఎ కూటమి నాయకులు పట్నం శివ, సాధు శ్రీధర్, గటం శ్రీను, గురుజల రవి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచర్ల కళ్యాణ్ చక్రవర్తి (చక్రి) మాట్లాడారు.

చంద్రబాబు హయాంలో మంచిపాలన

ప్రజాశక్తి-కోవూరు : సిఎం చంద్రబాబు నాయుడు మంచి పాలన అందిస్తున్నారని టిడిపి నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 12వ తేదీకి ఏడాది పూర్తి చేసుకుందన్నారు. ఈ ఏడాది కూటమి పాలనలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అరాచకం వైపు నుండి అభివృద్ధి వైపు నడిపించిందని జగన్ పాలనలో అస్తవ్యస్తమైన సకల వ్యవస్థలను చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేస్తున్నారన్నారు. వారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని తెలిపారు.

నాగమాంబపురం టిడిపి అధ్యక్షుడిగా గిరి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని నాగమాంబాపురం గ్రామ టిడిపి అధ్యక్షుడిగా ఒంటేరు గిరిని ఆ పార్టీ శుక్రవారం నియమించింది..ఈ మేరకు ఆయన నాయకులతో కలిసి నెల్లూరులోని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆమె నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషితో పాటు కొత్త,పాత నాయకులను సమన్వయం చేసుకుని పోవాలనీ ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు. ఈ పదవి కోసం ఆ గ్రామంలోని టీడీపీకు చెందిన మరో వ్యక్తి తీవ్రంగా ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయిందని పలువురి అభిప్రాయం. ఒంటేరుకే ఆ పార్టీ నేతలు మద్దతు పలికారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు బెజవాడ జగదీష్, హరికృష్ణ, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, పలువురు నాయకులు ఉన్నారు.

కూటమి పాలనలో ఆనందంగా ప్రజలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



శిలాఫలకం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం 3వ వార్డు పరిధిలో హరిజనవాడ, అరుంధతీయవాడ ప్రాంతంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు శనివారం ఆమె పర్యటించి వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో మంచినీటి సమస్య లేకుండా ఉండేందుకు 6 లక్షల రూపాయల నుడా నిధులతో తాగునీటి బోర్, పైప్ లైన్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఎన్నడ అనేవారికి తల్లికి వందనం పథకాన్ని ఎంతమంది పిల్లలుంటే అంతమందికి వారి తల్లుల ఖాతాల్లో నగదును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమ చేయడం జరిగిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో చేపడుతున్న మార్పుల కారణంగా రాష్ట్రం విద్యారంగంలో దేశానికే ఆదర్శంగా మారుతుందన్నారు. ఈనెల 20వ తేదీ నుండి అన్నదాత సుఖీభవ పథకం, ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో విద్యుత్ అధికలోడు తగ్గించేందుకు ఇప్పటికే 33, 11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణంలో ఉండగా మరో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల సేకరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, వైస్ చైర్మన్లు యరబల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, కమిషనర్ బాలకృష్ణ, పట్టణ, రూరల్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జగదీష్, 3వవార్డు కౌన్సిలర్ డా: అంటే ప్రత్యూష, తహశీల్దార్ అంజలి వెంకటేశ్వర్లు, డొడ్డ కోదండరామి రెడ్డి, తాళ్ల నరసింహస్వామి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలున్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట



మాట్లాడుతున్న తుమ్మల వెంకయ్య

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచాలని సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య అన్నారు. శనివారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు ఉపాధ్యక్షుడు అన్వర్ భాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు. నిత్యవసర వస్తువుల పంపిణీలో నూనె చింతపండు గోధుమలు మొదలైన వస్తువులు అందించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు సెస్సు ద్వారా వచ్చే నిధులు పక్క దారి పడుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రకటించిన విధంగా రైతులకు పెట్టుబడి సాయం వెంటనే మంజూరు చేయాలని కోరారు. అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కౌలుదారు చట్టాన్ని వెంటనే తగ్గించాలని సాగు మీటర్లను రద్దు చేయాలని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను, గౌరవ వేతనాలను ప్రభుత్వం ఇవ్వాలని, సిపిఎం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశ్వనాథరావుపేట సిపిఎం శాఖ కార్యదర్శి రామయ్య, తడనూతల శాఖ కార్యదర్శి పొట్టూరి శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మికులు మహేంద్ర, సిపిఎం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరామయ్య నేత్రదానం

ప్రజాశక్తి-విడవలూరు



మండల కేంద్రంలోని కామాక్షి నగర్‌కు చెందిన పొట్టిపూడి సుబ్బరామయ్య(67) అనారోగ్య కారణాల దృష్ట్యా శనివారం మృతిచెందారు. వివరాల్లోకి వెళితే సుబ్బరామయ్య బతికి ఉన్నప్పుడే నేను చనిపోతే నా కళ్లను, అవయవాలను దానం చేయమని వారి కుటుంబ సభ్యులను కోరినట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆయన చనిపోయిన తదనంతరం వారి కుటుంబ సభ్యులు మన సేవా సంస్థ చైర్మన్ దేవర శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌లో మృతుని కుటుంబ సభ్యుల సమక్షంలో నేత్రాలను ఐ టెక్నీషియన్ నాగేశ్వరరావు నేత్రాలను స్వీకరించడం జరిగింది. మా కుటుంబ సభ్యుల నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరు చూపు పొందడం ఆనంద మాకు గర్వకారణం అంటూ కుటుంబ సభ్యులు వెల్లడించారు.



'తుమ్మల' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగభూషణమ్మ రత్తయ్య, వసంత్ ఆధ్వర్యంలో చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు పట్టణ టిడిపి నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. వార్డు పరిధిలోని ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా లడ్డూలు పంచారు. కార్యక్రమంలో వార్డుకు చెందిన బాలకొండయ్య, మస్తానయ్య, ప్రవీణ్, పెంచలయ్య, కృష్ణయ్య, తదితరులు హాజరయ్యారు.

కావలి రెడ్‌క్రాస్‌కు అవార్డుల పంట

ప్రజాశక్తి-కావలి



ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తసేకరణలో ప్రతిభ చూపిన పలు రెడ్‌క్రాస్ శాఖలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పురస్కారాలు అందజేశారు. 2023-24, 2024-25 సంవత్సరాలకు గానూ కావలి రెడ్‌క్రాస్ రక్తదానం ద్వారా నిర్వహించిన శిబిరాలకు 6అవార్డులు లభించాయి. 2023-24 సంవత్సరంలో ఒక్కరోజులో అత్యధిక సంఖ్యలో రక్తదాతలను సమీకరించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం పొందిన 'సేవియర్స్' వాలంటరీ ఆర్గనైజేషన్ (టీం సేవియర్స్) అధ్యక్షుడు నల్లిబోగు ప్రణీత్ రాష్ట్ర మంత్రి నుండి పురస్కారం అందుకున్నారు. 2024-25 సంవత్సరంలో ఒక్క రోజులో అత్యధికంగా రక్తదాతల సమీకరణలో ద్వితీయ స్థానం సాధించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) తరఫున డాక్టర్ టి.రామ్ పురస్కారం అందుకున్నారు. 2024-25 సంవత్సరంలో విద్యాసంస్థలలో అత్యధిక సంఖ్యలో శిబిరం నిర్వహించి ప్రథమస్థానం సాధించిన విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరఫున ఆ సంస్థ పరిపాలనాధికారి కె.రామకృష్ణ పురస్కారం అందుకున్నారు. 2023-24, 2024-25 సంవత్సరాల్లో రక్తసేకరణలో కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం నాన్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాలలో ప్రథమ స్థానం సాధించగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. కావలి వంటి చిన్న పట్టణంలో రక్తదాన ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్న కావలి రెడ్‌క్రాస్‌ను పలువురు వక్తలు అభినందించారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు, ప్రధాన కార్యదర్శి ఎ.కె.పరిడా, కోశాధికారి పి.రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కె.హనీనాథ రెడ్డి, జిల్లా పాలకమండలి సభ్యులు కరిశె శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు. వరుసగా 8 సంవత్సరాలు ప్రథమ స్థానంలో కావలి రెడ్‌క్రాస్ నిలవడానికి సహకరించిన కావలి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, రెడ్‌క్రాస్ రాష్ట్ర నాయకత్వానికి కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

'సేవియర్స్'కు రాష్ట్రస్థాయి అవార్డు

ప్రజాశక్తి-కావలి : టీం 'సేవియర్స్' తరఫున శనివారం సంస్థ అధ్యక్షులు ఎన్.ప్రణీత్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ - రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు.



ఈ అవార్డును రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్ అందజేశారు. అక్టోబర్ 13 - 2023వ తేదీన సేవియర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో రికార్డు స్థాయిలో 614మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ క్యాంపు 2023 - 24 రెడ్‌క్రాస్ వార్షిక సంవత్సరంలో అతిపెద్ద రక్తదాన శిబిరంగా గుర్తింపు పొందినందుకు గానూ రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించు కొని ఈ అవార్డును సేవియర్స్ కు అందజేశారు.



రూ.20వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణానికి చెందిన ఓ ఇంజనీరింగ్ విద్యార్థినికి డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జాగదీమాడి ప్రణీత్ ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణానికి చెందిన కొల్లకుదురు అశోక్ కుమార్ జ్ఞానసిరి ఎస్ సిఇ కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆ విద్యార్థినికి ట్రస్ట్ తరఫున డాక్టర్ ప్రణీత్ రూ.20వేలు ఆర్థిక సహకారం చేశారు. ఆమె తండ్రి అశోక్‌కు శనివారం అందజేశారు. విద్యార్థిని చదువుకు తమ ట్రస్ట్ తరఫున సహకారం అందించామని, బాగా చదివి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ ఉన్నారు.

వయో వృద్ధులను గౌరవిద్దాం..

ప్రజాశక్తి-కావలి

సమాజంలో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ సామాజిక బాధ్యత అని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి కోరారు. "ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం" సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయో వృద్ధులను గౌరవించి, వారి అనుభవాలను, విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాద్యత మనపై ఉందన్నారు. వృద్ధుల పోషణ, సంరక్షణ కోసం 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొనిరావడం జరిగిందన్నారు.

వైసిపిలో బయటపడుతున్న విభేదాలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఉమ్మడి జిల్లాల వైసిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పలు కేసుల కారణంగా పోలీసులు అరెస్టు కావడంతో జిల్లా వైసిపిలోని నాయకుల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు ఒకొక్కటిగా బహిర్గతం అవుతున్నాయి. కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న వైసిపి నాయకుడి కుటుంబ సభ్యులను ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టరు పి.అనిల్‌కుమార్ యాదవ్, మరి కొంతమంది నాయకులు కలిసి ధైర్యం చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఆయన అనుచరగణం మాత్రం కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంటి వైపు చూసిన పాపాన పోలేదు. అంతే కాకుండా ఆయన వర్గానికి చెందిన, వైసిపి నగర అధ్యక్షుడిగా ఉన్న సన్నపురెడ్డి పెంచలరెడ్డి ఏకంగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో వైసిపి నిర్వీర్యం చేసుందుకు వైసిపి నాయకుడు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి పై బహిరంగ ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్న సమయంలో నగర అధ్యక్ష పదవికి మరొక వ్యక్తిని నియమించడం, ఈ నియామకం చేసే సమయంలో పార్టీలోని ప్రముఖల అభిప్రాయం తీసుకోకపోవడంపై తీవ్ర అభ్యతరం వ్యక్తం చేశారు. మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్‌గా పనిచేసిన డాక్టరు బాలచెన్నయ్య మృతి చెందారు. ఆయన మృతికి పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలియజేయడంతోపాటు, డాక్టరు బాలచెన్నయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన కారణంగా విద్యాసంవత్సరం ఆరంభం అవుతున్న తరుణంలో తల్లికి వందన పథకంలో నగదును తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలల్లో జమ చేసింది. అయితే ఈ నగదు జమ చేసే సమయంలో తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలున్నాయని, విద్యుత్తు బిల్లులు అధికంగా నమోదు అవుతున్నాయన్న కారణాలు చూపించి తల్లికి వందనం పేరుతో జమ చేస్తున్న నగదులో కోత విధించడం దారుణమంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం ఇంటింటికి రేషన్ సరుకులు సరఫరా చేస్తున్న వాహనాలను నిలిపివేసి లబ్దిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాలని కూటమి ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఉపసంహరించుకోని గతంలో మాదిరిగానే ఇంటింటికి వాహనాలల్లో రెషన్ సరుకులు సరఫరా చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ జిల్లా అధికార యంత్రాంగానికి ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున సామూహిక యోగా కార్యక్రమంలో పోటా పోటీగా నిర్వహించారు.

వీక్షణం

కార్మికుల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు


ఆటో కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మారు బోయిన రాజా పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలో జులై నెల 1వ తేదీన జరగనున్న నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం 6వ జిల్లా మహా సభలను జయప్రదం చేయాల ని కో రుతూ శనివారం తోటపల్లిగూడూరు మండలం న రకూరు సెంటర్ ఆ టో యూనియన్ అధ్యక్ష కార్యదర్శు లు నాశిన పరుశురామయ్య, ఆరణి గోపీల ఆధ్వర్యం లో ఆటో కార్మికులకు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజా ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. కార్యక్రమంలో వెంకట శేషయ్య, ఆకుల రఘు, బాషా, శీను, బాబు, మల్లి, ఎల్లి గోపి, బాలకృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు పథకాలు 'నో' అనడం అన్యాయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం దుర్మార్గమని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్, హె ల్పర్స్ యూనియన్ అనుబంధం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను పురస్కరించుకొని శనివారం ఆయన మాట్లాడారు. అంగన్వాడి పిల్లల కు తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలు పులో భాగంగా జూన్ 16 సోమవారం ఉదయం 10 గం టలకు నెల్లూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్ర దం చేయాలని పిలుపునిచ్చారు.

నేటి నుంచి వెంగమాంబ బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-దుత్తలూరు



దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంగమాంబ అమ్మవారి బ్రహ్మోత్స వాలు ఆదివారం నుంచి అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాలు జిల్లాల నుంచి సుమారు ఐదు లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు ఆలయ ధర్మకర్తలు అంచనా వేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుగా 15- 6-25 ఆదివారం అమ్మవారి పుట్టిన ఇల్లు వడ్డిపాలెంలో జరిగే పసుపు దంచు కార్యక్రమంతో నిలుపు మొదలు అవుతుంది. ఉత్సవాలు 16, 17, 18, 19వ తేదీల్లో అంగరంగ వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 16వ తేదీన సంతానం లేనటువంటి మహిళలు అమ్మవారిని వరపడే కార్యక్రమం 17న రథోత్సవం 18న కళ్యాణోత్సవం పసుపు కుంకుమ ఉత్సవం రాత్రి ప్రదానోత్సవం జరుగుతుంది. 19వ తేదీన అమ్మవారికి పొంగళ్ళు రాష్ట్ర స్థాయిలో ఎడ్ల బండలాగుడు పందేలు జరుగుతాయి. ఉత్సవాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ప్రత్యేక ఏర్పాట్లు చొరవ తీసుకుంటున్నారు. అమ్మవారి బ్రహ్మొత్సవాలకు చూడడానికి వచ్చిన భక్తులకు ఉచిత భోజనంతోపాటు తాగునీటి సమస్య లేకుండా వివిధ మార్గాలలో కుళాయిలు ఏర్పాటు చేశారు. ఆలయానికి వెళ్లే మార్గాలలో భక్తులకు ట్యాంకర్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారిని ఉషశ్రీ తెలిపారు.

In the Court of the Principal Junior Civil Judge : Gudur
I.A.No. 414 / 2024
O.S.No. 203 / 2024

Balli Anjaneyulu - Petitioner / Plaintiff
Vs
1. Pernati Hema Sushmitha
and another - Respondents / Defendants

Notice

To,
R2. Venati Leela Mohan Reddy,
S/o **Balasubrahmanyam Reddy,** residing at Flat No.101, Vani Mahal, Backside of Venkateswara Swamy Temple, Magunta Layout, Nellore City-524 003.

పై నెంబరున పిటిషనర్ / వాది పిటిషన్ షెడ్యూలు ఆస్తులను 1వ రెస్పాండెంట్ ఇతరులకు పరాధీనములు చేయకుండా ఇంజక్షన్ కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే30-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పిటిషనరు / వాది
బి.లక్ష్మమ్మ, అడ్వకేట్, నెల్లూరు.
ఎస్‌కె.నాగూర్, అడ్వకేట్, గూడూరు.

In the Court of the Principal District & Sessions Judge : Nellore
Crl.M.P.No. 1280 / 2024
(Crl.M.P.No. 718 / 2014)
Cr.No.119/2011 of Nellore II Town P.S. Nellore.
State-Inspector of Police, CID, RO, Nellore. - Petitioner/Complainant
Vs
1. Kurapati Raghuram (A1)
and 13 others - Respondents / Accusud

Notice

To,
R4. **Guduru Madhavi @ Latha (A4),** D/o **Krishnamurthy,** R/o Anantapuram Village, R/o Kummaripalem (V), T.P. Gudur (Md), Now residing at D.No.8/7/560, New Colony, Jakirhussain Nagar, Nellore, Trustee Member of New Vision Foundation Venugopal Nagar, Nellore.
R5. **Kodavatiganti Elizabetha Rani @ Rani** (A5), D/o **David Raju,** ABM Compound, Kavali, Trustee Member of New Vision Foundation, Venugopal Nagar, Nellore.
R6. **Chilaka Nagamani** (A6), D/o **Krishnaiah** (Late), D.No.1646/1, Near Aided School, Woodhouse Sangam, Stone Housepet, Nellore, Trustee Member of New vision Foundation, Venugopal Nagar, Nellore.
R7. **Shaik Shahina** (A7), D/o **Hussain,** New residing at 22/245, Kummari Street, Haltaleem, Mulapet, Nellore.
R12. **Annuru Rasool Saheb (A12),** S/o **Gudu Saheb,** Plot No.105, 1st Floor, Megana Apartments, Balaji Nagar, Tirupathi.
R13. **Manapati Ravindra** (A13), S/o **M.Masthanaiah,** Backside of Royal Theatre, Guduru Town, SPSR Nellore District.

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషన్ షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు అనుమతి కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీ యొక్క నోటీసు **తే24-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

STATE - INSPECTOR OF POLICE
CID, RO, NELLORE.

In the Court of the Principal District & Sessions Judge : Nellore
Crl.M.P.No. 1144 / 2023
Cr.No. 145 / 2011 of Agirepalli Police Station, Krishna District.
Addl. Director General Of Police,
A.P. CID, Mangalagiri - Petitioner/Complainant
Vs
1. Heavenly Interdenominal Mission Trust Chennai, and 8 others - Respondents / Accusud

Notice

To,
R1. **Heavenly Interdenominal Mission Trust** (HIM) Regd.No. 2971-06, 83, Dr.Beema Rao Nagar, Pattabhiram, Chennai, Tamilnadu State (A1).
R2. **Melingi Prabhakaran @ John Prabhakar,** S/o **M.Elaiah,** No.83, Dr.Beema Rao Nagar, Pattabhiram, Chennai-600072, Tamilnadu State. (Director and Managing Trustee) (A-2).
R4. **Thota Srinivasulu,** S/o **Seshaiah,** 4th Floor, Madhavi Apartments, Lakshmi Puram, Stone housepet, Nellore, A.P. State, (Trustee) (A-4).
R6. **Gollapalli Krupakar,** S/o Late **Antaiah,** B.V. Kondaiah, D.No. 35, Kamraj Salai, Tirumullaivayal, Thandaiperiyar Nagar, S.M.Nagar Post, Chennai-600062, Tamilnadu State (Trustee) (A-6).
R9. **Devasahayam James Vincent,** S/o **Devasahayam,** No.5, Thamaraj Street, Thiruvalluvar, Nagar Kamaraju Nagar Post, Avadi Chennai, Tamilnadu State (A-129).

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు పిటిషన్ షెడ్యూలు ఆస్తిని అటాచ్‌మెంటు (జప్తు) జరిపించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీ యొక్క నోటీసు **తే24-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

STATE - INSPECTOR OF POLICE
CID, RO, NELLORE.

In the Court of the Principal Junior Civil Judge : Gudur
O.S.No. 203 / 2024

Balli Anjaneyulu - Plaintiff
Vs
1. Pernati Hema Sushmitha
and another - Defendants

Notice

To,
D2. Venati Leela Mohan Reddy,
S/o **Balasubrahmanyam Reddy,** residing at Flat No.101, Vani Mahal, Backside of Venkateswara Swamy Temple, Magunta Layout, Nellore City-524 003.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తులకు తనని ఓనర్‌గా డిక్లేర్ చేయమని మరియు పర్మినెంట్ ఇంజక్షన్ కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే30-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వాదితరపు
బి.లక్ష్మమ్మ, అడ్వకేట్, నెల్లూరు.
ఎస్‌కె.నాగూర్, అడ్వకేట్, గూడూరు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన శ్రీమతి **కొమ్మూరి శివకామేశ్వరి,** భర్త **కొండల రావు,** డోర్ నెం.11-839, బొగ్గుల వీధి, సంత పేట ఏరియా, నెల్లూరు సిటి అను వారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **కొల్లూరు బాల సత్యనారాయణ రంగ ప్రసాద్** అను వారి వద్ద నుండి **రిజిష్టర్డు విక్రయ పత్రం తేది: 13-04-2016 దాక్యుమెంటు నెం.1598/2016** ద్వారా కొనుగోలు చేసినారు. అదే సమయంలో సదరు **కొల్లూరు బాల సత్యనారాయణ రంగ ప్రసాద్** ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించిన **ఒరిజినల్ లింకు దాక్యుమెంటు నెం. 2838/1983 మరియు 2601/1963** ర్లు నా క్లయింట్‌కి ఇచ్చివున్నారు. నా క్లయింట్ **తే 08-06-2025**దిన డిఆర్ ఉత్తమ్ హోటల్ వీధి ఎదురుగా జెరాక్స్ తీసుకుంటుండగా **ఒరిజినల్ లింకు దాక్యుమెంటు నెం.2601/1963రు** పోగొట్టుకున్నారు. నా క్లయింట్ చుట్టుప్రక్కల ఎంత వెతికిన ప్రయోజనం లేకుండా పోయినదని చెప్పుచున్నారు. సదరు **ఒరిజినల్ లింకు దాక్యుమెంటు నెం. 2601/1963రు** ఎవ్వరికైనా దొరికినయెడల నా క్లయింట్‌కు గానీ లేదా ఈక్రింది అడ్రస్సుకు గానీ తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది. సదరు ఆస్తిపై ఎవ్వరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి రెండు వారాలలోపు నా క్లయింట్ కు గానీ లేదా ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్థిషెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రి॥డి॥ యిలాకా, స్టోన్‌హౌస్ పేట స॥రి॥లో చేరిన, నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్‌లో చేరిన, నెల్లూరు నగరం, (సర్వే నెం.110 రు పరిధిలోని) స్టోన్‌హౌస్‌పేట, శివాజీ నగర్‌లోని మున్సిపల్ వార్డు నెం.6 రు, పాత డోరు నెం.174 రు, క్రొత్త డోరు నెం.171 రు, అసిస్‌మెంటు నెం.1031007479 రుకు సంబంధించిన 12.5 అంకణములు లేక 100 చదరపు గజములు స్థలమున్నూ, యిందులోని ఆర్.సి.సి. మిద్దె యిల్లు, స్థలం వగైరాలకు **హద్దులు:- తూర్పు:** శ్రీ రామగిరి వెంకట సుబ్బరామయ్య గారి యింటికి యీ యింటికి మధ్య యీ యింటి స్వంత గోడ. **దక్షిణం:** యీ యింటికి మరియు హక్కుదారుని యింటికి మధ్య స్వంత ప్రహరీగోడ. **పడమర :** రోడ్డు (రాజవీధి), **ఉత్తరం:** తాతా అనసూయమ్మ గారి యింటికి యీ యింటికి మధ్య ఉమ్మడి గోడ. యీ హద్దులలోని 12.5 అంకణములు లేక 100 చదరపు గజములు స్థలమున్నూ, యిందలోని గ్రౌండ్ ఫ్లోర్ 612 చ॥అ॥లు ఆర్.సి.సి. మిద్దె యిల్లున్నూ, ఏ.సి.సి. రేకుల బాత్‌రూము 48 చ॥అ॥ లున్నూ, ఫస్ట్ ఫ్లోర్ 612 చ॥అ॥లు ఆర్.సి.సి. మిద్దె యిల్లున్నూ, యీ యింటికి అమర్చిన తలుపులు, ద్వారబంధరములు, అలమరలు, కిటికీలు, పై కప్పు సామానులు, అడుగు స్థలము, నెం.32313, 56229 ర్లు గల కరెంటు మీటరు, డిపాజిట్టు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, వైరింగు, బాత్‌రూము, లెట్రిన్‌లు, బోరుపాయింటు, మోటారు, కొళాయి వగైరా యింటికి సంబంధించిన మామూలు రాకపోకలు యావత్తు యీజ్‌మెంటు హక్కులతోటి.

G.S.R. RAVI TEJA Reddy, B.Com., L.L.B., L.L.M.,
Advocate, Door No.23/1150/140, Near Pyramid,
Lecturers Colony, Magunta Lay-out North,
S.P.S.R Nellore - 524 003. Cell: 7013 455 477